క్లుప్తంగా

హీరో శ్రీకాంత్ కారు తనిఖీ



సినీ నటుడు శ్రీకాంత్ కారును తనిఖీ చేస్తున్న అధికారి ఎస్కే బాబూరావు

సబ్బవరం: ఎన్నికల నేపథ్యంలో అనకాపల్లి–ఆనందపురం జాతీయ రహదారిపై బాటజంగాపాలెం టోల్ గేట్ సమీపంలోని ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద బుధవారం పోలీసులు వాహనాలను విస్తృతంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో అటుగా వెళ్తున్న సినీ హీరో శ్రీకాంత్ కారును పోలీసులు తనిఖీ చేశారు. పూరీ నుంచి హైదరాబాద్ వెళ్తున్నట్లు శ్రీకాంత్ టీమ్ సభ్యులకు తెలిపారు.ఎఫ్ఎస్టీ టీమ్ లీడర్ ఎస్కే బాబూరావు ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేశారు

పరవాడ జనసేనలో భగ్గుమన్న వర్గ విభేదాలు

పరవాడ: మేజర్ పంచాయతీ పరవాడ జనసేనలో వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. జనసేన ఆవిర్భావం నుంచి కష్టపడి పనిచేసిన తనకు పార్టీలో తగిన ప్రాధాన్యం కల్పించలేదని ఆ పార్టీ నాయకుడు చుక్క నాగు తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. నిన్న కాక మొన్న పార్టీలో చేరిన అవకాశ వాద నాయకులను అందలం ఎక్కించి తొలి నుంచి పార్టీ కోసం ఆహర్నిశలు శ్రమించిన తనను, పార్టీ కార్యకర్తలను అధిష్టానం నిర్లక్ష్యం చేస్తుందని నాగు నిరసన వ్యక్తం చేసినట్టు తెలిసింది. తనకు విలువ లేని చోట ఇమడలేమన్న విషయాన్ని తన అనుచరుల వద్ద వెల్లడించినట్లు తెలియవచ్చింది. ఈ మేరకు నాగు తన ఆవేదనను తన కార్యకర్తలకు బుధవారం వాట్సాప్ గ్రూపుల్లో మెసేజ్‌ల ద్వారా తెలియజేశారు. అనుచరులతో చర్చలు జరిపి ఏ పార్టీలో చేరేది నిర్ణయం ప్రకటించనున్నట్టు సమాచారం.

13న కార్మికులకు వేతనంతో కూడిన సెలవు

బుచ్చెయ్యపేట: సార్వత్రిక ఎన్నికలు సందర్భంగా కార్మికులకు వేతనంతో కూడిన సెలవును ఏపీ కార్మిక శాఖ మంజూరు చేసినట్లు చోడవరం సహాయ కార్మికశాఖ అధికారి పి. సూర్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్బవరం, బుచ్చెయ్యపేట, రావికమతం, చీడికాడ, వి.మాడుగుల, కె. కోటపాడు, దేవరాపల్లి మండలాల్లోని అన్ని గ్రామాల్లో కార్మికులకు ఆయా దుకాణాల యజమానులు, సంస్థ ప్రతినిధులు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోకుండా సెలవు మంజూరు చేయని వారిపై 9492555018, 9948037377 ఫిర్యాదు చేయాలని కోరారు.

గంగవరం పోర్టు నుంచి బొగ్గు రవాణాకు అంగీకరించండి

- స్టీల్‌ప్లాంట్ అధికారులు, నాయకుల అభ్యర్థన



గంగవరం పోర్టు కార్మికులకు చేతులెత్తి నమస్కరిస్తున్న స్టీల్‌ప్లాంట్ సీజీఎం గాంధీ

ఉక్కునగరం: గంగవరం పోర్టులో ఉన్న స్టీల్ ప్లాంట్‌కు చెందిన బొగ్గును ప్లాంట్‌కు రవాణా చేయడానికి అంగీకరించాలని గంగవరం పోర్టు కార్మిక సంఘాల నాయకులను ఉక్కు పరిశ్రమ అధికారులు, కార్మిక సంఘాల నాయకులు కోరారు. గత నెల 12 నుంచి స్టీల్‌ప్లాంట్‌కు చెందిన లక్షల టన్నుల బొగ్గు, ఇతర ముడిపదార్థాల రవాణా నిలిచిపోయింది. బొగ్గు కొరత వల్ల స్టీల్‌ప్లాంట్ కోక్ ఓవెన్స్ బ్యాటరీల పరిస్థితి అత్యంత క్లిష్ట స్థాయికి చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో స్టీల్‌ప్లాంట్ ఉన్నతాధికారులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు బుధవారం ప్లాంట్ నుంచి ర్యాలీగా గంగవరం పోర్టుకు చేరుకున్నారు. అక్కడ ఉన్న గంగవరం పోర్టు నాయకులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గంగవరం పోర్టు కార్మికులకు తమ నుంచి పూర్తి మద్దతు ఇస్తామన్నారు. ప్రస్తుత ప్లాంట్ క్లిష్ట పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని తమ బొగ్గును రవాణాకు అనుమతించాలని చేతులెత్తి నమస్కరించి విజ్ఞప్తి చేశారు. గంగవరం పోర్టు కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ తమకు జిల్లా యంత్రాంగం నుంచి స్పష్టమైన హామీ లభించాలన్నారు.స్టీల్‌ప్లాంట్ సీజీఎంలు ఎ.కె.సోట్బీ, జి.గాంధీ, జీఎం ఎస్.భాను పాల్గొన్నారు.



98వవార్డు అప్పన్నపాలెంలో అదీప్‌రాజ్‌కు హారతి ఇస్తున్న మహిళలు



93వవార్డు కృష్ణానగర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

సంక్షేమ సారథి సీఎం జగన్

- మాట తప్పని వ్యక్తిత్వం ఆయన సొంతం
- కూటమి కుట్రలకు బుద్ధి చెప్పండి
- ఫ్యాన్ గుర్తుకు ఓటేసి సంక్షేమ పాలనకు మద్దతు పలకండి
- పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్



98వవార్డు అప్పన్నపాలెంలో ఎన్నికల ప్రచారంలో ఫ్యాన్ గుర్తు చూపిస్తున్న అదీప్‌రాజ్

సింహాచలం: పార్టీలు, కులాలు చూడకుండా సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని 93వవార్డు సాయిమాధవ్‌నగర్, దుర్గానగర్, కృష్ణానగర్,బాలాజీగార్డెన్స్, విరాట్‌నగర్, ప్రహ్లాదపురం, శ్రీనివాసనగర్, షిప్‌యార్డ్‌కాలనీ, సింహపురికాలనీ, అప్పన్నపాలెంలో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా మార్గాల్లో పెద్ద మహిళలు, నివాసితులు అదీప్‌రాజ్‌కు హారతులు పట్టారు. జై జగన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అదీప్‌రాజ్ మాట్లాడుతూ రైతు రుణమాఫీ, సున్నావడ్డీ, ఇంటికో ఉద్యోగం అంటూ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఎలా మోసం చేశారో గుర్తు పెట్టుకోవాలన్నారు. ఎలక్షన్ల కోసం మళ్లీ అబద్ధాలతో వస్తున్న వారికి ప్రజలే ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు.

మాటకు కట్టుబడడం జగన్ నైజం

ఇచ్చిన మాటకు కట్టుబడడమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విధానం అని చెప్పారు. అమ్మఒడి, డ్వాక్రా రుణమాఫీ, సున్నా వడ్డీ, చేయూత, విద్యాదీవెన, వసతి దీవెన, సంపూర్ణ పోషణ, గోరు ముద్ద తదితర హామీలన్నింటినీ నెరవేర్చి మేనిఫెస్టోకి వన్నె తెచ్చిన నేతగా జగన్‌మోహన్‌రెడ్డి రికార్డు సాధించారని చెప్పారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థ తీసుకొచ్చి ప్రజల ముంగిటకే పాలన తెచ్చారన్నారు. అలాంటి వలంటీర్లపై చంద్రబాబు తన మనుషుల ద్వారా ఫిర్యాదు చేసి పింఛన్ల పంపిణీని అడ్డుకుని అవ్వాతాతలను అవస్థలు పెట్టారన్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయగానే వలంటీర్లు ఇంటికి తీసుకెళ్లి పింఛన్లు పంపిణీ చేసే ఫైల్‌పైనే మొదటి సంతకం పెడతారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనతో పాటు ఎంపీగా బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ 93వ వార్డు ఇన్‌చార్జి దాసరి అన్నపూర్ణ, నాయకులు దాసరి సత్తిబాబు, బండి సత్తిబాబు,వినోద్, రమేష్, శ్రీకాంత్, అడ్డాల రామరాజు, జిలానీ, ఎస్‌జేడీ శ్రీను పాల్గొన్నారు. 98వ వార్డు అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు,ఇన్‌చార్జి ఎర్ర వరాహ నరసింహం, అడవివరం కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి, నాయకులు పీతల అప్పలరాజు, నడింపల్లి రామరాజు, పీతల విష్ణుమూర్తి, కంచుబోయిన సింహాద్రి, సూరిశెట్టి సూరిబాబు, యశ్వంత్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



93వవార్డు కృష్ణానగర్‌లో అదీప్‌రాజ్‌కు స్వాగతం పలుకుతున్న ప్రజలు



సభకు హాజరైన అప్పన్నపాలెం గ్రామస్తులు

యాదవులకు వైఎస్సార్‌సీపీ పెద్దపీట



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

- మేయర్ గొలగాని హరివెంకటకుమారి

సబ్బవరం: యాదవులకు రాజకీయంగా ఎంతో సముచిత స్థానం కల్పించి చట్టసభలతో పాటు పలు నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. సబ్బవరంలోని ఓ కన్వెన్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ టీడీపీ యాదవుల సంఖ్యా బలం అధికంగా ఉన్నా తగిన ప్రాధ్యాన్యత,ప్రాతినిధ్యం కల్పించలేదన్నారు. యాదవులను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు మాత్రమే వినియోగించుకున్నారన్నారు. కలియుగ వైకుంఠం తిరుపతిలో సన్నిధి గొల్లకు స్వామి ద్వారాన్ని తెరిచే భాగ్యాన్ని కల్పించి జీవో తీసుకొచ్చిన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి యాదవ సమాజమంతా మద్దతుగా నిలవాలని కోరారు. రాష్ట్రంలో ప్రధాన నగరాలైన విశాఖపట్నం,తిరుపతి రెండు మేయర్ పదవులతోపాటు, రెండు ఎమ్మెల్సీలు, వీఎంఆర్‌డీఏ చైర్మన్,రెండు మంత్రి పదవులు,రెండు రాజ్యసభ పదవులను యాదవులకు ఇచ్చారన్నారు. ఎంతో ప్రాముఖ్యమైన విశాఖ నగరానికి దేశంలోనే అత్యున్నత వ్యక్తులు వచ్చినప్పుడు విశాఖ ప్రథమ పౌరురాలిగా ఆహ్వానించే భాగ్యాన్ని యాదవ కులానికి చెందిన తనకు కల్పించారన్నారు. యాదవులంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే మద్దతుగా నిలుస్తారని తెలియజేసారు.ఎమ్మెల్యేగా అన్నంరెడ్డి అదీప్‌రాజ్‌ను, అనకాపల్లి ఎంపీగా బూడి ముత్యాలనాయుడును అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎం జగన్ మోహన్‌రెడ్డికి బహుమతిగా ఇవ్వాలన్నారు. మీకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు మీ మేయర్‌గా.. మీ సోదరి ఉందని గుర్తుంచుకోవాలని సూచించారు. మేయర్ దంపతులను యాదవ నాయకులంతా ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పెందుర్తి జెడ్పీటీసీ ఉప్పిలి కనకరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బయిలపూడి భగవాన్ జయరాం,పార్టీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీను, పీతల విష్ణు,మాజీ కార్పొరేటర్ చొప్ప నాగరాజు,సరిపల్లి గణేష్,పిల్లల అప్పలనాయుడు, పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు పల్ల కృష్ణ,కోరాడ చందూయాదవ్,బందం రాంబాబు,పల్ల అప్పారావు,చట్టి తాతారావు,బొట్టా రమణ,గొంప అప్పారావు,బొట్టా సంతోష్,ఇసరపు కృష్ణ,కదుపుట్ల అక్కునాయుడు,గొలగాని దేముడు,సర్వసిద్ధి బోరయ్య తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న యాదవ సంఘం నాయకులు

స్టీల్‌ప్లాంట్ రక్షణలో జోక్యం చేసుకోండి

- కలెక్టర్‌కు 'ఉక్కు' సీఎండీ లేఖ

ఉక్కునగరం: సంక్షోభంలో ఉన్న స్టీల్‌ప్లాంట్ కోక్ ఓవెన్స్ బ్యాటరీల రక్షణ విషయంలో జోక్యం చేసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను బుధవారం స్టీల్‌ప్లాంట్ సీఎండీ అతుల్ భట్ కోరారు. స్టీల్‌ప్లాంట్‌కు బొగ్గు రవాణా చేయాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ అమలుకు నోచుకోకపోవడం ఆందోళనకరంగా ఉందన్నారు. పోర్టు యాజమాన్యం బొగ్గు రవాణాకు చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు.బొగ్గు అందుబాటులో లేక ఉత్పత్తి తీవ్రంగా తగ్గిందని చెప్పారు. తమ సొంత లోడర్లు, డంపర్ల ద్వారా బొగ్గు తరలించడానికి అవసరమైన భద్రతను అందించాలని జిల్లా పరిపాలన వ్యవస్థను, పోలీసులను లేఖలో సీఎండీ అభ్యర్థించారు.

ఫ్యాన్ గుర్తుపై ఓటేయండి

- ఎమ్మెల్యే అదీప్‌రాజ్
- పెందుర్తిలో విస్తృత ప్రచారం



పెందుర్తి అయ్యప్ప కాలనీలో మహిళలతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్



ప్రచారంలో పాల్గొన్న ప్రజలు



సరిపల్లి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్, చిత్రంలో దేవిసొంబ, నాయకులు

పెందుర్తి: జీవీఎంసీ 96వ వార్డులో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ విస్తృత ప్రచారం చేపట్టారు. పెందుర్తి పాతూరు, రాచ్చెరువు, అయ్యప్పకాలనీ, ప్రశాంతి నగర్, పులగానిపాలెం, నల్లక్వారీ, మర్రిచెట్ల కాలనీ, బీసీ కాలనీ, పాత ప్రభుత్వాస్పత్రి, ఆంజనేయస్వామి గుడి ప్రాంతం, రెల్లి కాలనీ, దొగ్గవానిపాలెం, దొగ్గవానిపాలెం కాలనీ, రైల్వే స్టేషన్, రోలింగ్ మిల్, రాడివారి కల్లాలు, చిన్నమిల్లు, వెలంపేట, బృందావన్‌కాలనీ, బృందావన్‌కాలనీ, వేగివారి వీధి ప్రాంతాల్లో ప్రజలు అదీప్‌రాజ్‌కు బ్రహ్మరథం పట్టారు. ఆయా ప్రాంతాల్లోని మహిళలు, వృద్ధలతో అదీప్‌రాజ్ ఆప్యాయంగా మాట్లాడారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనతో పాటు ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని కోరారు. పార్టీ సీనియర్ నాయకులు దాడి రమణచిట్టి, గొర్లె రాముననాయుడు, శరగడం నరసింహమూర్తి, దాడి ఉమామహేష్, కిల్లి అప్పారావు, దొగ్గ గౌతమ్, శరగడం కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

సరిపల్లిలో..

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోడిగుడ్ల దేవిసొంబ ఆధ్వర్యంలో సరిపల్లి పంచాయతీలో ఎమ్మెల్యే అదీప్‌రాజ్ ప్రచారం చేశారు. భారీ ఎత్తున ప్రజలు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. కోలాటాలతో మహిళలు స్వాగతించారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో తను, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడును ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. నాయకులు సేనాపతి హేమంత్, కలిగి రాము, గొల్లవిల్లి భాస్కరరావు, షేక్ ఖాన్ సాహెబ్, బొడ్డు శివ అప్పారావు, గెంజి వెంకటరమణ, గొంతిన కృష్ణంనాయుడు, కలిగి దేముళ్ళు, సరిపల్లి శ్రీరాములు, కన్నూరి రాము, శేశెట్టి జనార్దన్, కాకి వరలక్ష్మి, శేశెట్టి సత్యవతి, పంచాయతీ వార్డు మెంబర్లు, ప్రజలు పాల్గొన్నారు.

హోరెత్తిన ఎన్నికల ప్రచారం



పెదనాయుడుపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న మండల లక్ష్మణ తదితరులు



బోదువలసలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న గండి రవి కుమార్ తదితరులు

సబ్బవరం: గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం ఇంటింటి ఎన్నికల ప్రచారం హోరెత్తించారు. ఐదేళ్లలో అందించిన సంక్షేమ పథకాలను వివరించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా అన్నంరెడ్డి అదీప్‌రాజ్‌ను, ఎంపీగా బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ ప్రభుత్వాన్ని దీవించాలని పిలుపునిచ్చారు.

- బోదువలసలో గండి రవికుమార్ ఆధ్వర్యంలో సర్పంచ్ నేబర్తి శ్రీనివాసరావు,మాజీ సర్పంచ్ కోన సంజీవరావు,పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు యడ్ల నాయుడు, పాల సొసైటీ అధ్యక్షుడు బండయ్య ప్రచారం నిర్వహించారు.
- సబ్బవరం మేజర్ పంచాయతీ పరిధిలోని పెదనాయుడుపాలెంలో ఉపసర్పంచ్ మండల లక్ష్మణ, సబ్బవరపు నాగభూషణం,సబ్బవరపు బుజ్జి తదితరులు ప్రచారం చేపట్టారు.

పరవాడ మండలంలో..

పరవాడ: పరవాడలో ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు, జేసీఎస్ కన్వీనర్ వెన్నల సన్యాసిరావు ఎన్నికల ప్రచారం సాగించారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు.

- నాయుడుపాలెం సర్పంచ్ కూండ్రపు వరలక్ష్మి సీతారామయ్య ఆధ్వర్యంలో హస్తినాపురం, పాతరాజనపాలెం, మెట్టపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అమ్మాజీ పాల్గొన్నారు.
- తిక్కవానిపాలెంలో ఎమ్మెల్యే అభ్యర్థి అదీప్‌రాజ్ తండ్రి సత్యనారాయణ ఎన్నికల ప్రచారం చేశారు.
- సాలాపువానిపాలెం వైఎస్సార్‌సీపీ కన్వీనర్ సాలాపు సంతోష్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం సాగించారు.
- గొర్లివానిపాలెంలో సర్పంచ్ గొర్లి అమ్మలు గోపి, ముత్యాలమ్మపాలెంలో సచివాలయ కన్వీనర్ బొంది అచ్చిబాబు, బొంది మసేను ఇంటింటి ప్రచారం సాగించారు.



పరవాడలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎంపీపీ వెంకటపద్మలక్ష్మిశ్రీనివాసరావు



నాయుడుపాలెంలో ప్రచారం సాగిస్తున్న సర్పంచ్ వరలక్ష్మిసీతారామయ్య



గొర్లివానిపాలెంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సర్పంచ్ గొర్లి అమ్మలు గోపి



ముత్యాలమ్మపాలెంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు

డెవలప్‌మెంట్ వాచ్

• సచివాలయాలతో గ్రామ స్వరాజ్యం



పెందుర్తి మండలం జుత్తాడ గ్రామ సచివాలయం



సబ్బవరం మండలం అసకపల్లి గ్రామ సచివాలయం

మహాత్మాగాంధీ, అంబేడ్కర్, జ్యోతిరావు పూలే వంటి మహనీయులు కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని స్వాతంత్ర్యం వచ్చిన 72 ఏళ్ల తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సాకారం చేశారు. అవసరమైన వివిధ సర్టిఫికెట్ల కోసం మండల, జిల్లా కేంద్రాల్లో అధికారులు, నాయకుల చుట్టూ తిరగకుండా ప్రజల ఇంటి ముందే వాటిని అందించేందుకు గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేశారు. ప్రజల చెంతకే సేవలు అందించడానికి ప్రతి 50 ఇళ్లకు ఒక వలంటీర్‌ను నియమించారు. పెందుర్తి నియోజకవర్గంలోని 53 గ్రామ పంచాయతీలను అనుసంధానం చేస్తూ 43 సచివాలయాలను రూ.13 కోట్లతో నిర్మించారు. జీవీఎంసీ పరిధిలో 43 సచివాలయాల నిర్మాణానికి/పాత భవనాల ఆధునీకరణకు రూ.15 కోట్లు వెచ్చించారు. నిలువనీడ లేని నిరుపేద కుటుంబాలను వలంటీర్ల ద్వారా గుర్తించి వారికి ప్రభుత్వం ద్వారా ఇంటి స్థలాలు అందేలా చూడడం వంటి అత్యుత్తమ సేవలు అందించడంతో సచివాలయ వ్యవస్థ ప్రజల మన్ననలు అందుకుంటుంది. – పెందుర్తి



సబ్బవరం మండలం గొటివాడ గ్రామ సచివాలయం



ముత్యాలమ్మపాలెంలో రూ.37 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం

సింహగిరి.. భక్త ఝరి



కోలలకు పూజలు చేస్తున్న భక్తులు



గరిడీ నృత్యాలు చేస్తూ కీర్తనలు ఆలపిస్తున్న భక్తులు

సింహాచలం: గంధం అమావాస్యనుపురస్కరించుకుని బుధవారం సింహగిరికి భక్తులు పోటెత్తారు. శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని ఇలవేల్పుగా పూజించే ఉత్తరాంధ్ర జిల్లాల్లోని మత్స్యకారులు కుటుంబ సమేతంగా తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. కొండదిగువ వరాహ పుష్కరిణిలో స్నానాలు ఆచరించారు. స్వామివారి ప్రతిరూపాలుగా వెంట తీసుకొచ్చిన కోలలకు పూజలు చేశారు. అమృత కలశాలు, పండ్లు సమర్పించారు.